UTF

# ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్

# A.P.UNITED TEACHERS' FEDERATION

చెన్నుపాటి భవన్, పాలపర్తివారి వీధి, విజయవాడ–520002

ఇ–మెయిల్: aputf1974@gmail.com; వెబ్‌సైట్: www.aputf.org; ఫోన్ నం.:0866-2973763

**Shaik Sabjee** 9440016343

**P. Babu Reddy** 9490300650

ప్రచురణార్థం

తేది: 09.02.2020

# సిపిఎస్ రద్దు, పిఆర్‌సి, డిఎ సాధనకై మార్చి 3న జిల్లా కేంద్రాలలో ర్యాలీలు, బహిరంగ సభలు – యుటియఫ్

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్) రాష్ట్ర కార్యవర్గ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు షేక్ సాబ్జీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సిఎఏ, ఎన్‌పిఆర్, ఎన్‌ఆర్‌సిలు ఎవరి ప్రయోజనాల కోసమని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం ప్రజల సమస్యలను పక్కదారి పట్టించే విధంగా మతాల మధ్య చిచ్చుపెట్టే విధంగా రాజకీయాలు చేయటం తగదన్నారు. కేంద్రబడ్జెట్‌లో విద్యారంగానికి నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం చేయడం సమంజసం కాదని, 10% కేంద్ర బడ్జెట్‌లో నిధులు, రాష్ట్ర బడ్జెట్‌లో 30% నిధులు విద్యారంగానికి కేటాయించాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రతిపక్ష నాయకునిగా వున్నప్పుడు కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సిపిఎస్) అధికారంలోకి వచ్చిన నెలరోజుల లోపు రద్దు చేస్తామని పాదయాత్రలో అనేకసార్లు ప్రకటించారు. కానీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెలలు గడుస్తున్న సిపిఎస్ రద్దుపై ముఖ్యమంత్రి స్పష్టం చేయటంలేదన్నారు. గత ప్రభుత్వం టక్కర్ రిపోర్టు కోసం కాలయాపన చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం తిరిగి కమిటీల పేరుతో కాలయాపన చేయటం సరి కాదన్నారు. వెంటనే సిపిఎస్ రద్దు ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.

రాష్ట్ర చరిత్రలో ఎన్నడులేని విధంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులకు 4 డిఏలు బకాయి పడిందన్నారు. పే రివిజన్ కమీషన్ (పిఆర్‌సి) కాలపరిమితి ముగిసినప్పటికి ప్రభుత్వం నాలుగుసార్లు గడువు పొడిగించుకుంటూ పోవడం ఉద్యోగులపట్ల ప్రభుత్వ వైఖరిని తెలియజేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెలాఖరులోగా సిపిఎస్ రద్దు, పిఆర్‌సికి బడ్జెట్‌లో నిధులు కేటాయింపు చేయటం, బకాయివున్న 4 డిఏలను ప్రకటించాలని కోరుతూ ఫిబ్రవరి 29వరకు కార్డు క్యాంపెయిన్ నిర్వహించాలని, మార్చి 3న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో పెద్దఎత్తున ర్యాలీలు – బహిరంగ సభలు నిర్వహించాలని రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించిందని అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు షేక్ సాబ్జీ, పి.బాబురెడ్డి తెలిపారు.

ఈ కార్యవర్గ సమావేశంలో గౌరవాధ్యక్షులు కె.ఎస్.ఎస్.ప్రసాద్, సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, ఎన్.నాగమణి, కోశాధికారి కె.శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శులు గొంటి గిరిధర్, బి.లక్ష్మిరాజ, జి.ప్రభాకరవర్మ, కె.సురేష్‌కుమార్, ఎ.కృష్ణసుందరరావు, ఏ.ఎన్.కుసుమకుమారి, కె.పరంధామయ్య, కె.శేషగిరి, వి.మహేష్, టి.రఘుపతిరెడ్డి మరియు 13 జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఇట్లు

భవదీయులు

(షేక్ సాబ్జీ)
అధ్యక్షులు

(పి.బాబురెడ్డి)
ప్రధానకార్యదర్శి